# నేను పతివ్రతను కాను

## కొత్తపల్లి ఉదయబాబు

అడల్ట్స్ ఓన్లీ!

అందంగా అలంకరించ షిన ఆ గదిలో పందిరి మంచం చుట్టూ పందిరి మ మొగ్గల మాలలు పలు చని దోమ తెర మాదిరిగా ద ంగా కట్టబడి గదిలోకి ప్రవేశించే మాష్టారి కోసం ెదురుచూసే పిల్లల్లా గాలికి అటూ యిటూ వూ తూ వూసులా డుకుంటున్నాయి. ప్రక్కనే పాయ్ మీద ఒక పళ్ళెం నిండా సీజన్‌లో ొరికే తాజా పళ్ళు పలు రకాలు, తేనె లుకుతున్న ట్లున్న రకరకాల స్వీట్లు మ క పళ్ళెంలో మిస్ యూనివర్స్, మిస్టర్ యూని వర్స్ పోటీలకు ఒకే స్టేజిమీ 'షో' గా నిలబడిన యువతీ, యు కుల్లా అందంగా అమర్చబడి ఉన్నా యి.

'పెళ్ళిసందడి' అగర్‌బత్తిల వాసన గదంతా వ్యాపించగా, తాంబూ సేవనం కోసం అన్నట్టుగా యాలకులు, వంగ, దాల్చినచెక్క, కవిరి, తమల కులు, సున్నం, వక్కపొడి, కుంకు పువ్వు మొదలైనవన్నీ ఒక మహా 'క ్యానికి' సంధానకర్తలుగా మరో పళ్ళెంలో రీక్షిస్తు న్నాయి.

అత్యంత అద్భుతం అనిపించే రీతిలో అ మైన రకర కాల పూవులతో అమర్చబడిన 'లవ్‌సింబల్' పూలతో పాటు, ఆ పాతకాలపు పందిరిమంచంపై త్తపరుపు తనపై కలగబోయే ఒత్తిళ్ళను ఎలా తట్టు ాలా అని ఆతృతతో రెండు దిళ్ళనూ కళ్ళుగా చేసుక చూస్తున్న ట్టుంది.

తలుపుకిర్రుమని శబ్దం చేసేసరికి టివరకూ ప్రశాంతంగా ఉన్న వస్తువులన్నీ లోపలికి ర ోయే అడు గుల శబ్దం కోసం గుమ్మంవైపే చూస్తున్నంత శాంతంగా ఉన్న ఆ గదిలోకి అడుగుపెట్టాడు న నవరుడు ప్రణీల్! అతని వెనుకనే అతని బట్టలకంటి రిదైన మైల్డ్ సెంటెడ్ స్మెల్ గదంతా వ్యాపించి అక్కడి వాతావరణానికి ఒక విధ 'మత్తు'ను కలుగచేస్తున్నాయి.

లోపలికి వచ్చిన అతను తలుపులు దగ్గ వేసి ఫాన్ వేశాడు. మొదటి రాత్రి మన సున పెడుతున్న కలవరం అతని నుదుట, చేతులలోనూ, మెడ దగ్గర సన్నటి చిరు చెమటగా మారి ఉండడం వల్ల కాబోలు ఫా గాలి రివ్వున తగలడంతో అతని శరీరం ఒక్కసారిగా చల్లబడినట్లు ప్రకంపించి ఒక్క ణం ఉక్కిరిబిక్కిరి అయ్యాడతను.

మేకప్ అవసరం లేని ఎవర్ గ్రీన్ హీరో ఉన్న అతను తన సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ క్వాలిఫికేషన్‌ను ప్రక్కనపెట్టి మనసులో మె టిసారి కంప్యూటర్ ముందు కూర్చున్న వాడిలా ఉద్వేగంతో ఉన్నాడు. మెదడుల బేసిక్ ఫండమెంటల్స్‌ను మనసులోకి రిఫ్రెండ్ చేసుకుంటున్నాడు.

'మొదటిరాత్రి' అనే ఫైల్ ఓపెన్ చెయ్యడానికి ఏ సింటెక్స్ ఉపయోగించాలో, అందుకోసం ఏ బటన్ ఎక్కడ ప్రెస్ చేస్తే ఏవిధమైన ఔట్‌పుట్ వస్తుందో అని కళ్ళ ముందున్న అదృశ్య స్క్రీన్ మీద రకరకాల దృశ్యాలు వూహించుకుంటున్న అతని ఆలోచనలకు అంతరాయాన్ని కలగచేస్తూ 'శకుంతల' లోపలికి అడుగు పెట్టింది.

పక్వానికి వచ్చిన అడవి పనస తొనలా, దబ్బపండు వర్ణంతో, అచ్చమైన మునికన్య 'శకుంతల'లా నిండైన ఆమె విగ్రహాన్ని చూస్తూనే అతని నిగ్రహం పటా పంచలైపోయింది. ఆడది అంత అందంగా, సుకుమారంగా, సున్నితంగా నడవగలదు అని అతడు ఆ క్షణమే చూస్తున్నాడు. కాలిక్రింద పూవులు నలిగిపోతాయేమో, అరవిరిసిన మల్లె మొగ్గలు మళ్ళీ ముడుచుకుపోతాయేమో అన్నంత సుతిమెత్తగా నడచి వచ్చి అతని ముందు రెండడుగుల దూరంలో నిలబడిన ఆమె నిజంగా 'శకుంతల' వేషంలో ఉంది.



అందమైన మొదటి రాత్రి యిదేమి వింత వేషం? యిదేవ యినా నాట కమా? లేక పెద్దలు కావాలని చేసి పంపిన అలంకా రమా? గదిలోకి

రాబోయే ముందు 'కార్యం' సందర్భంగా దంపతులుగా తామి ద్దరూ పూజ చేసిన ప్పుడు అందమైన కాటన్ చీరలో పుత్తడి బొమ్మలా తన ప్రక్క కూర్చొని స్పర్శ చేతే

తనని రోమాంచితం చేసింది ఈమేనా? అతని మనసు ఆలోచనలు హోరెత్తిస్తుం
డగా ఆమె తలుపు గడియవేసి వచ్చింది. అనాచ్ఛాదితమై డిభుజం జబ్బమీద పావ
లాకాసంత రెండు టీకామచ్చలు తేనెరంగులో స్పష్టంగా స్తున్నాయి.

కోరిక తేనెటీగ మనసును ముల్లులా గుచ్చుతుంటే అ ఆమెను సమీపించాడు.
అంతవరకూ చేతిలో అలాగే ఉంచుకున్న వెండిపాల గ్లాస అందుకుని టీపాయ్ పై
పెట్టాడు.

ఆమె తన చేతివేళ్ళు అతనికి తాకకుండా జాగ్రత్తపడి .

నీలం అంచున్న తెల్లచీర కొంగుపట్టుకుని ఆమెను త కి లాక్కుందామనుకున్న
అతని ఆశ అడియాశ అయింది.

ఆమె భుజంపై చేయి వేయబోయాడు.

ఆమె రెండు చేతులూ జోడించి రెండడుగులు వెనక వేసి తలెత్తింది. తెల్లకలువ
రేకులవంటి ఆమె నయనాలు నిండా నీరున్న కొలనుల్లా ఉన్నాయి. అతను హతాశుడయ్యా .

''వద్దండీ..నన్ను..నన్ను మీరు తాకవద్దు''

''ఏం ఎందుకని? సిగ్గా?'' అతను చిలిపిగా అడిగి రెండు అడుగులు ఆమె
ముందుకు వేశాడు.

''కాదండీ! నేను..నేను''

''ఊ..నువ్వు?...'' కొంటెతనంతో అతని కళ్ళు మె స్తున్నాయి.

''మీకెలా చెప్పాలో నాకు తెలియడం లేదు. నేను..నే పతివ్రతను కాను!''

అతను సర్పద్రష్టలా ఆగిపోయాడు.

''శకుంతలా!'' అగాథంలోంచి వచ్చినట్టు కీచుగా ఉ అతని స్వరం.

''మీరు నన్ను మనస్ఫూర్తిగా క్షమించండి'' ఆమె వెనక్కి నడిచి గోడకి అతుక్కుపోయింది.

''యింకేం క్షమించడం. నీ వేషంతోనే నాకు సగం మతిపోయింది. మిగిలిన సగం నీ మాటలతో పోయింది. నీ మాటలకి నాకు కోపం రావడం లేదు. ఇదే యింకో మగాడయితే లాగి ఒక్కటిచ్చి యీపాటికి బయటకుపోయేవాడు''

ఆమె ప్రాధేయపడుతున్నట్టుగా అంది.

''నిజమేననుకోండి! యిలాంటి మాట విన్నాక పౌరుషం ఉన్న ఏ మగాడైనా అదే పని చేస్తాడు. కాని చదువు, సంస్కారాలతో పాటు విజ్ఞత ఉన్న మీరు మాత్రం అసలు కారణం అడిగి తెలుసుకుంటారని నా నమ్మకం! అందుకే మీరలా మంచం మీద కూర్చోండి. నేను మీకొక కథ చెబుతాను. అది విని కూడా మీరు నన్ను ఏలుకుంటానంటే నా అంత అదృష్టవంతురాలు ఈ ప్రపంచంలో ఉండదు. సరేనా?'' ఆమె కళ్ళు తుడుచుకుని అన్న మాటలకు అతడు లేని ఓపిక తెచ్చుకొని మంచం మీద కూర్చున్నాడు.

ఆమె అతనికి దగ్గరగా వచ్చి మళ్ళీ నిలబడింది.

''పూర్వం జమదగ్ని మహాముని భార్య రేణుకాదేవి రోజూ వేకువఝామున నదీ తీరానికి వెళ్ళి భర్త నామాన్ని అనుక్షణం జపిస్తూ మనస్ఫూర్తిగా మనసులో భర్తకు నమస్కరించుకుని అక్కడి యిసుకతో ఒక బిందెను చేసి దానితో భర్త చేసే నిత్య పూజాభిషేక జలం తెచ్చేదట!''

అతను వెర్రి మొహం వేసుకుని వినసాగాడు.

''ఆమె యిసుకతో బిందెనెలా చేయగలిగిందంటారు?'' ఆమె ప్రశ్న అతనికి చిరాకుతోపాటు విసుగును కూడా కలిగించింది.

## కొందరు రసికుల జీవి లివి!

గొప్ప ఖ్యాతి పొందిన రసికుల మోహాత్మక జీవితాలు విస్మయాత్మకంగా ఉంటాయి. మానవ జీవితాల్ని విపులంగా వర్ణించిన సుదీర్ఘ కావ్యం 'డివైన్ కామెడీ'లో ప్రియురాలైన బీట్‌రైస్‌ను బ్రహ్మాండంగా వర్ణించాడు ప్రసిద్ధ ఇటలీ రచయిత డాంటే.

ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ జోసెఫైన్‌ను ఎంతో ప్రేమించాడు. ఫ్రెంచి నవలాకారుడు బాల్‌జాక్ ప్రేమించిన అనేకమంది అతనిని నిర్భాగ్యుడైన పండితునిగా మార్చారు. చివరకు అతడు తన 51 వ ఏట మిక్కిలి ధనవంతురాలైన పోలిష్ సుందరాంగిని వివాహం చేసుకున్నాడు. సంవత్సరం తిరగకుండానే బాల్‌జాక్ మరణించాడు.

పోలిష్ వాగ్గేయకారుడు ఫ్రెడరిక్ చాపిన్ జీవితంలో ఎంతోమంది అందగత్తెలను ప్రేమించాడు. ఇతను కూడా 39 సంవత్సరాల చిన్న వయస్సులోనే మరణించాడు.

ప్రసిద్ధ బ్రిటిష్ సినీ నటుడు, చార్లీ ప్లిన్ అనేకమంది స్త్రీలతో బంధం పెట్టుకున్న రసికుడుగా గణింపబడ్డాడు. ఇతడు నాలుగు ర్లు, ప్రతీసారీ తనకంటే తక్కువ యసు గలవారిని వివాహం చేసు న్నాడు. 54 వ సంవత్సరంలో 19 ంవత్సరముల వయస్సుగల ఊనా సాల్‌ను వివాహం చేసుకుని సుఖంగా ఉన్నాడు.





300 సంపుటాల అద్భుతమైన కల్పిత కథలు వ్రాసిన ఫ్రెంచి రచయిత అలెగ్జాండర్ డ్యూమస్ 22 వ ఏట భార్యను పారిస్‌లో ఒక ఇంట్లో వుంచాడు. ఇంకో భార్యను, కుమారుని మరో ఇంట్లో ఉంచాడు. ఒకసారి ఇతడి మేనకోడల్ని అని చెప్పుకుంటూ ప్రయాణం చేసిన ఆమె వాస్తవంగా అతడి కొత్త భార్య!

**–బద్దిగం పాండురంగారెడ్డి**

''ఆమె పతివ్రతా శిరోమణి కాబట్టి'' కసిగా అన్నాడతను.

''అందుకనే నేను పతివ్రతను కాను అన్నది'' ఆమె బుంగమూతి పెట్టి.

''నువు చెప్పే కథకి, దీనికీ ఏ సంబంధం ఉందో నాకు అర్థం కాలేదు శకుంతలా!'' జాలిగా అన్నాడతను.

''పూర్తిగా వినండి మరి! ఒక వేకువ ఝాముననదీ తీరానికి అభిషేక జలం తీసుకురావడానికి వెళ్ళిన రేణుకాదేవికి ఆకాశగమనం చేస్తున్న శివపార్వతులు కనిపించారట. 'ఎంత అద్భుతమైన జంట' అనుకుంది రేణుకాదేవి అపురూపమైన ఆ జంటను చూసి. ఆ ఒక్క క్షణం వివశురాలైనందువలన ఆమె పాతివ్రత్యం నశించి ఆ తర్వాత ఎంత చేద్దామన్నా ఆమె యిసుకతో బిందెను తయారుచేయలేకపోయిందట.

ఆమె అవస్థను పూజా సమయం మించిపోయిన తరుణంలో దివ్యదృష్టితో గమనించిన జమదగ్ని మహర్షి, తన పుత్రుడు పరశురాముని పిలిచి అతని తల్లిని తోడ్కొని రమ్మన్నాడట. ఆమె వచ్చాక ఆమెకు తన పుత్రుని ఆయుధమైన గండ్ర గొడ్డలితో శిరచ్ఛేదం శిక్షగా విధించాడట.''

''ఆ తరువాత?''

''తండ్రి ఆజ్ఞను శిరసావహించి తండ్రికి నమస్కరించి పరశురాముడు తన తల్లి తలను గండ్ర గొడ్డలితో నరికాడట. తన ఆజ్ఞ శిరసావహించిన పుత్రుని, జమదగ్ని మహర్షి ఏదైనా వరం కోరుకోమన్నాడట. అతడు వెంటనే తన తల్లిని తిరిగి పునర్జీవితురాలిని చేయమని కోరాడట. ఆయన సంతోషించి భార్యను బ్రతికించాడట. ఒకసారి శిరచ్ఛేదమై తిరిగి పునర్జన్మ పొందిన ఆమె ఏనాడూ తన పతిని తప్ప మరొకరిని తలవక పతివ్రతా శిరోమణి అయిందట! ఈ కథ నుంచి మీరు గ్రహించిందేమిటి?''

''పతియే ప్రత్యక్ష దైవమైన ఏ స్త్రీయైనా పతివ్రతా శిరోమణిగా పూజింపబడుతుంది. పర పురుషుని పొరపాటునైనా కన్నెత్తి చూస్తే ఆమె పాతివ్రత్యం నశిస్తుంది అని. ఇంతకూ ఈ కథలో బలాత్కారాలు, తన ప్రియురాలిని పొందడం కోసం మారువేషంతో వచ్చి మోసం చేసిన మాయా దేవరుని వృత్తాంతం లాంటివేమీ లేవే?'' అనుమానంగా అడిగాడతను.

''అందుకే నా బాధ అంతా''

''అర్థం కాలేదు శకుంతలా''

''అవునండీ! నా భర్త హీరో సుమన్ అంత హైట్, సల్మాన్‌ఖాన్ లాంటి బాడీ, అర్జున్‌లాంటి చురుకుదనం, నవీన్ లాంటి సిన్సియారిటీ, మహేష్‌బాబులాంటి అప్పియరెన్స్ యిలా ఒక్కొక్కదానికి ఒక్కొక్కరిని ఎంపిక చేసుకుని వాళ్లందరూ కలబోసిన వ్యక్తిలా నా భర్త ఉండాలని నేను 'పెద్దమనిషి' అయిన నాటి నుండి కన్నెగౌరీ వ్రతం చేసి మరీ కోరుకున్నాను. ఒక్కక్షణం భర్త మీద నుంచి ఏకాగ్రతను మరల్చిన రేణుకాదేవే పాతివ్రత్యం కోల్పోతే, నేను పతివ్రతను ఎలా అవుతాను చెప్పండి?'' బేర్‌మంది శకుంతల.

''నీ బొంద! మనిషిని కేవలం తలుచుకుంటేనే పతివ్రత కాకుండా పోతారా ఎవరైనా? పెళ్ళికి ముందు బోలెడంతమంది అమ్మాయిలని నేనూ చూశాను. మరి నా పాతివ్రత్యం పోయినట్టేనా? అయినా ఈ విషయాలన్నీ ఎక్కడ ఔపోసన పట్టావు?''

ఆమె ముక్కు చీదింది.

''చూడండి. నాకదంతా అనవసరం. నామీద ఒట్టేసి చెప్పండి. మీకెంతమందితో సంబంధం ఉంది?''

''నిజంగా శకుంతలా! నీమీద ఒట్టు. నాకు యిప్పటివరకూ ఆ 'అనుభవం' లేదు'' అతను తన చేయి తీసి ఆమె తలమీద పెట్టబోయాడు.

''ఆగండి! ఆ 'అనుభవం' అంటే ఏదని మీ ఉద్దేశం? అంటే...అంటే మీరు..నా దగ్గర అబద్ధం ఆడుతున్నారు. అసలు మీకేం తెలియకపోతే ఆ 'అనుభవం' అన్న పదం ఎందుకు వాడారో చెప్పండి''

''ఖర్మరా దేవుడా! మరింకేమని చెప్పాలి? మొదటిరాత్రి ఏ భార్యాభర్తలయినా మనలా మాట్లాడుకుంటారా ఎక్కడయినా?''

''చూశారా! నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఎలా మాట దాటవేస్తున్నారో! నేను అన్యాయం అయిపోయానురా దేవుడో! నేనే పతివ్రతను కాను అనుకుంటే శీలం కోల్పోయిన మొగుడిని కూడా అంటకట్టావా దేవుడో!''

ఇంక నిగ్రహం కోల్పోయిన వాడిలా అరిచి జుట్టు పీక్కున్నాడు అతను! ''యీ...'' అంటూ!

ఇంక పరిస్థితి విషమిస్తోంది అని గ్రహించిన శకుంతల అతనిని ఒక్కసారిగా వాటేసుకుంది.

ఆమె వెచ్చని స్పర్శతో అతని స్విచెస్ ఆనయ్యాయి. అయినా తెల్లబోతూ అడిగాడు తనలో పాకడం మొదలుపెట్టిన మత్తును అనుభవిస్తూనే.

''మళ్ళీ యిదేమిటీ?''

ఆమె గోముగా అంది.

''ఏం లేదండీ! మీరెంత నిఖార్సయిన మనిషో తెలుసుకోమని గదిలోకి రాబోతుంటే బామ్మ ఈ కథ చెప్పి పంపించింది. నాకు యిప్పుడు పరిపూర్ణమైన శీలవంతుడు భర్తగా దొరికాడన్న ఆనందం మిగిలింది. అలాగే మీకోసం దాచుకున్న ఈ పద్ధెనిమిదేళ్ళ పరువాలను మీ చేతుల్లోపెడుతున్నాను. యిక మీ యిష్టం''

అతని చేతుల్లో ఆమె పుత్తడి బొమ్మలా ఒదిగిపోయింది.

అతడామెను మెల్లగా మంచం దగ్గరగా తీసుకువచ్చి ఆమెను కూర్చోబెట్టి అతడామె రెండు భుజాలపై చేతులు వేశాడు.

''నా కార్యెక్టర్ మీద నీకంత అపనమ్మకమైతే పెళ్ళిచూపుల్లో మనం సింగిల్‌గా మాట్లాడుకున్నపుడే అడగవచ్చుగా!''

అతడామె ముక్కుకు తన ముక్కును, ఆమె నుదుటికి తన నుదురు అన్చుతూ అడిగాడు.

''చాల్లెండి! పెళ్ళికి ముందు ఎంత యింటర్వ్యూ అయితే మాత్రం మీకు ఆ 'అనుభవాలే'మయినా ఉన్నాయా అని ఏ పెళ్ళికూతురు, పెళ్ళికొడుకుని అడుగుతుంది చెప్పండి!'' ఆమె కనుబొమలెగరేసి విచిత్రంగా చెప్పిన ఆమె సమాధానానికి బదులుగా ఆమె ప్రక్కన కూర్చుంటూ అన్నాడు.

''యింతసేపు నన్ను వెర్రి వెధవను చేసి ఆడించినందుకు యింక ఏం ఆడిగినా చెప్పడం ఉండదు. అంతా చేసి చూపించడమే!''

''ఛీ పాడు! చూపించడమేమిటి?''

''అదేనోయ్! అనుభవం రుచి చూపించడం! అయినా ప్రతీ మనవరాలికి తల్లి కంటే మంచి గైడ్‌గా 'బామ్మ'లుంటారు ఎందుకంటావ్?''

''మీరు యిలాంటి చవట ప్రశ్నలు వేసి సమయం వృథా చేస్తారని వాళ్ళకి ముందే తెలుసు కాబోలు! అలా వృథా చెయ్యకుండా తమ అనుభవాలన్నీ కలబోసి టెక్నిక్స్ నేర్పేటందుకే ఈ బొమ్మలు గైడ్స్‌గా ఉండేది అర్థం అయిందా!'' అతని నెత్తి మీద చిన్నగా మొట్టింది ఆమె.

అతను మాట్లాడలేదు. ఆమెను వివశురాలిని చేసే ప్రయత్నం మొదలు పెట్టాడు. అతని మైక్రోప్రాసెసర్ అతను యిస్తున్న యిన్‌పుట్ సంకేతాలు అందుకుంటూనే అతని మస్తిష్కపు స్క్రీన్ మీద అవుట్‌పుట్‌ని అందించసాగింది. అతను తన మనసు ప్రింటర్‌పై వరుసగా వస్తున్న చిత్రాలను ముద్రించుకునే ప్రయత్నంలో మునిగిపోయాడు.

★

